తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

బుధవారం

26 ఆగస్టు 2026


## క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

- **ప్రజలతో ముఖాముఖిగా మంత్రి జూపల్లి కృష్ణారావు**
- **సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు**



**కొల్లాపూర్, ఆగస్టు 25(జనంసాక్షి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి నేరుగా వివరించారు.ప్రజలు తీసుకువచ్చిన ప్రతి సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు సావధానంగా విని, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19 కౌన్సిలర్ వార్డులకు సంబంధించిన సమస్యలపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లతో సమస్యలను చర్చించడంతో పాటు, ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, మున్సిపల్ సేవలు తదితర అంశాలపై ప్రజలు, కౌన్సిలర్లు మంత్రికి వివరించారు.ప్రతి వార్డులోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఇలాంటి ముఖాముఖి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత...**

ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రికి వివరించారు.

## మరమ్మతులకు నోచుకోని చేర్యాల బైపాస్ రోడ్డు

- **రోడ్డు పరిస్థితి ఇలా.. ప్రయాణమెలా**
- **పాలకులు మారినా.. మారని చేర్యాల అభివృద్ధి**
- **ప్రయాణమంటేనే నరకయాతన..**

**పట్టించుకోని • అధికారులు.. పాలకల వర్గం**



**చేర్యాల, ఆగస్టు 25 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై అధ్వాన్నంగా మారింది. గుంతలమయంగా మారిన రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు, ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. కొత్త రోడ్డు మంజూరై ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు టెండర్లు పిలవకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వాలు రోడ్డు నిర్మాణం చేస్తామని హామీలు ఇచ్చినా, నేటికీ నిర్మాణం చేపట్టలేదు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా చేర్యాల పట్టణ అభివృద్ధి మాత్రం అక్కడే వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పట్టణ వాసులు విమర్శిస్తున్నారు. ఈ రోడ్డు గుంతలమయంగా ఉండటంతో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి పలువురు గాయపడి, ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.ఈ బైపాస్ రోడ్డు గుండా హుస్నాబాద్, ధూల్మిట్ట, నంగునూర్, జనగామ, సిద్దిపేట, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి వెంటనే బైపాస్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## భూముల రీసర్వే కార్యక్రమాన్ని గడువు లోగా పూర్తి చేయాలి



**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 25, (జనంసాక్షి):** జిల్లాలో భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకమైన, పగడ్బందిగా సేవలు అందించాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి సర్వే-ల్యాండ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలోనీ ఇదివరకు వరి కొనుగోలు నిర్వహించే ప్రాంతంలో చేస్తున్న ప్రభుత్వ భూమి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో చేపడుతున్న భూ పునఃసర్వే కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునఃసర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రతి లైసెన్స్‌డ్ రీ-సర్వేయర్ వారికి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా భూ పునఃసర్వే పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగాన్ని కూడా పాటించాలని తెలిపారు. భూముల రీ-సర్వే అంటే ఇప్పటికే ఉన్న భూమి రికార్డులను, భూమి సరిహద్దులను, విస్తీర్ణాన్ని ఆధునిక సర్వే పద్ధతులతో మళ్లీ కొలిచి, రికార్డులతో సరిపోల్చే విధంగా ఈ ప్రక్రియ పగడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట సర్వే ల్యాండ్ ఏడి సుదర్శన్, మండల సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యనగండ్ల గ్రామంలో బయటపడిన చారిత్రక శిల్పకళ



**కొల్చారం, ఆగస్టు 25(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని ఎనగండ్ల గ్రామంలో అపురూపమైన పురాతన శిల్పకళ సంపద వెలుగు చూస్తోందని చరిత్ర పరిశోధకుడు బుర్ర సంతోష్ తెలిపారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో శిల్పాలు, వాటి శిలాఖండాలు విస్తరించి ఉన్నాయని పేర్కొన్నారు. ఆంజనేయ ఆలయం సమీపంలో నల్ల రాతిపై చెక్కిన గజలక్ష్మి శిల్పం ఏక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఇవి మెతుకు సీమ చారిత్రక వైభవానికి ముఖ్యమైన ఆధారాలని తెలిపారు.

## ప్రమాద రహిత రహదారుల లక్ష్యంగా పనిచేయాలి

- **అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**మెదక్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** ప్రమాద రహిత రహదారుల లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై సంబంధితఅధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ స్పాట్స్ వివరాలు, పీఎం రాహత్, పీఎం రహవీర్, ప్రధాన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణరక్షణ తక్షణ కర్తవ్యం గా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. ప్రధానమంత్రి రాహత్ పథకం కింద రోడ్ యాక్సిడెంట్ గోల్డెన్ అవర్ 01లక్ష 50 వేల రూపాయలు క్యాష్ లెస్ ట్రీట్మెంట్, గురించి చర్చిస్తూ ప్రమాదం జరిగిన ఏడు రోజులు లోపు దరఖాస్తు చేసుకున్న వారికి ఆ పరిధిలో ఉన్న ఎస్ హెచ్ ఓ, సహకారంతో ఎఫ్ఐఆర్ కాపీ, దరఖాస్తు చేసుకోవాలన్నారు, పీఎం రహవీర్ ఈ పథకం కింద ప్రమాద బాధితులకు సహకారం చేసిన . వారికి 25 వేల రూపాయలు రివార్డు కొరకు దరఖాస్తు చేసుకునే విధానం, ప్రధాన అంశాలపై చర్చించామన్నారు. ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రతా నియమాలు కఠిన తరం చేయాలని ప్రమాద రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ .ఈ శంకర్, నేషనల్ హైవే 765 డిజి కరుణాకర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎస్బిసిఐ సందీప్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబి ర్యాలీని ప్రశాంతంగా జరుపుకోవాలి

- **ఎస్పీ డాక్టర్ వినీత్**




**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 25(జనంసాక్షి):** జిల్లాలో బుధవారం నిర్వహించనున్న మిలాద్- ఉన్-నబి పండుగ ర్యాలీని ప్రశాంతంగా శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముస్లిం కమిటీ సభ్యులు, ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వ ర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు, పోలీస్ పికెట్లు, ప్రధాన చౌరస్తాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ కులమతాలకు అతీతంగా పండుగను శాంతియుత వాతావరణంలో, సోదరభావంతో నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు. అలాగే సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితరాల్లో ఇతర మతాలు, వర్గాల మనోభావాలను కించపరిచేలా, రెచ్చగొట్టేలా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎలాంటి అనుచిత పోస్టులు, వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు, సందేశాలపై సోషల్ మీడియా మానిట రింగ్ సెల్ ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పోస్టులు, సందేశాలు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# తప్పులతడకగా స్మార్ట్ రేషన్ కార్డులు..

- స్మార్ట్ రేషన్ కార్డుల్లో ఊరి పేరు తప్పుగా ముద్రణ
- వరిగుంతం కార్డుల్లో కొల్చారం పేరు..
- సరిచేస్తామన్న తహసీల్దార్ శ్రీనివాస చారి







**కొల్చారం, ఆగస్టు 25 (జనంసాక్షి):** ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల్లో గ్రామం పేరు తప్పుగా ముద్రితమైంది. కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామానికి సంబంధించిన రేషన్ కార్డుల్లో వరిగుంతం పేరుకు బదులుగా కొల్చారం గ్రామం పేరు ముద్రితమైంది. వరిగుంతం గ్రామంలోని 13వ రేషన్ షాప్ డీలర్ పరిధిలో మొత్తం 480 రేషన్ కార్డులు ఉన్నాయి. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జీపీఓ సమక్షంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అయితే కార్డులను పరిశీలించగా వరిగుంతం గ్రామానికి చెందిన కార్డుల్లో గ్రామం పేరు కొల్చారం అని ముద్రించి ఉండటం వెలుగులోకి వచ్చింది. దీంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు.

**తహసిల్దార్ వివరణ...**

మండలంలోని వరిగుంతం గ్రామంలో 13వ రేషన్ షాప్ డీలర్ పరిధిలోని కార్డులలో గ్రామం పేరు కొల్చారం అని ముద్రించి ఉండటం వాస్తవమే వీటిని సరి చేస్తామని తాసిల్దార్ తెలిపారు.

## బాలికలకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యం



**రాయికోడ్, ఆగస్టు 25 (జనంసాక్షి):** బాలికలకు నాణ్యమైన విద్యను అందించి వారికి అన్ని సౌకర్యాలు సమకూర్చి పాఠశాలలో చేరిపించడమే ప్రభుత్వ లక్ష్యమని రైకోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆయన మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, ఎంపీడీవో ఎంఎ షరీఫ్, ఎస్ఐ చైతన్య కిరణ్, సర్పంచ్ రాధా తుకారంలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నిఖిల, కేజీబీవీ ఎస్ఓ దీపిక, సఖి కేంద్రం సభ్యులు సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి

- చైర్‌పర్సన్ బృంగి రత్నమాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





**కల్వకుర్తి, ఆగస్టు 25(జనంసాక్షి):** వనమహోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని జేపీనగర్ కళాశాలలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి గ్రామంలో ఘనంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమం



**నంగునూరు, ఆగస్టు 25(జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పచ్చదనం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సర్పంచ్ చేర్యాల రాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పర్యావరణ హిత కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతి, గ్రామ నాయకులు జంగిటి స్వామి, పిల్లి యాదగిరి, పుట్ట నరసింహులు, పిల్లి కరుణాకర్, మల్యాల ఐలయ్య మరియు వైద్య సిబ్బంది ఏఎన్ఎం భాగ్యలక్ష్మి పాల్గొని పచ్చదనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

- ఎస్ ఐ ఆర్ నోటీసులకు సమాధానం ఇవ్వండి
- కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ



**నారాయణపేట ఆగస్టు 25(జనంసాక్షి):** ఓటుతోనే ప్రజా స్వామ్య పరిరక్షణ సాధ్యమని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన ముసా యిదా ఓటర్ లిస్టులో మీ పేరు లేకున్న పూర్తి వివరాలు ఇవ్వని వారికి ఎన్నికల సంఘం నోటీసు ఇచ్చి ఈ నెల 27 నుంచి విచారణ జరుపుతుందని తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరు పూర్తివివరాలతో బిఎల్ఓలకు సమాధానం ఇవ్వాలని సూచించారు. నోటీసులకు సమాధానం ఇచ్చి ఓటును సురక్షితం చేసుకోవాలని కోరారు. అందుకు బిజెపి నాయకులు అందుబాటులో ఉంటారని ఇది అందరి బాధ్యతగా గుర్తించాలని పిలుపు నిచ్చారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు



**మెదక్ టౌన్, ఆగస్టు 22 (జనంసాక్షి):** మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ పట్టణంలోని వెస్లీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లా (మెదక్, సంగారెడ్డి) జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపికల్లో మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 70 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జట్టు ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన 18 మంది క్రీడాకారిణులతో జిల్లా జట్టును ఏర్పాటు చేసి, సెప్టెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు నిజామాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనేలా సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ శిక్షకులు వెండి వినయ్, ప్రకాష్, సెలక్షన్ కమిటీ సభ్యులు రూపేందర్ పి.డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలపై కఠిన చర్యలు

- జడ్చర్ల తహసీల్దార్ సి.నర్సింగరావు

**జడ్చర్ల, ఆగస్టు 25 (జనంసాక్షి):** నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరిపిన, రవాణా చేసినా లేదా నిల్వ ఉంచినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని మంగళవారం జడ్చర్ల తహసీల్దార్ సి. నర్సింగరావు స్పష్టం చేశారు. మండల పరిధిలోని అమ్మపల్లి, కుర్వగడ్డపల్లి శివారులో ఉన్న శ్రీ పరషవేదీశ్వర స్వామి (మీనాంబరం) ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 75 ట్రాక్టర్ల ఇసుకను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఓ దినపత్రికలో దేవుడి పేరుతో ఇసుక దందా అనే శీర్షికతో వెలువడిన వార్తా కథనంపై తహసీల్దార్ తక్షణమే స్పందించారు. అడిషనల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించారు. ఈ పరిశీలనలో మిడ్జిల్ మండలం భైరంపల్లి శివారులోని దుందుభీ వాగు నుంచి అనుమతులు లేకుండా ఇక్కడికి ఇసుకను తరలించినట్లు నిర్ధారణ అయింది. ఆలయ నిర్మాణ పనుల కోసమే ఇసుకను తీసుకొచ్చామని కమిటీ సభ్యులు తెలిపినప్పటికీ, మైనింగ్ లేదా రెవెన్యూ శాఖల నుంచి ముందస్తు అనుమతులు లేకపోవడంతో అధికారులు ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక దుర్వినియోగం కాకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ అధికారి పర్యవేక్షణలో భద్రపరిచారు. ఈ వ్యవహారానికి సంబంధించి సమగ్ర నివేదికను తదుపరి చట్టపరమైన చర్యల కోసం జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌లకు సమర్పించినట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ సంపదను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## ఓటరు నమోదు సభలను సద్వినియోగం చేసుకోవాలి: తహశీల్దార్ నిర్మల

**జగదేవ్ పూర్ ఆగస్టు 205 (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సర్ - 2026 కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన జగదేవ్ పూర్ మండల పరిధి లోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల ఎన్నికల అధికారి, తహశీల్దార్ నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలు వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యం ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల సమక్షంలో, ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించడం, కొత్తగా ఓటరుగా నమోదుకు కావలసిన అర్హులైన పౌరుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే క్లెయిమ్స్, అభ్యంతరాలను నమోదు చేయడం జరుగుతుందని ఆయా గ్రామాల్లోని ప్రజలందరూ, ముఖ్యంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఏలు, యువ ఓటర్లు ఇతర అర్హులైన పౌరులు గ్రామ సభలకు హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన దరఖాస్తులు సమర్పించి ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడంలో సహకరించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## రైతునేస్తంతో వనమహోత్సవం



**గుండుమాల్, ఆగస్ట్ 25(జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని బోగారం గ్రామంలో రైతు వేదికలో రైతునేస్తం లైవ్ కార్యక్రమంలో ఎరువుల బుకింగ్ కోసం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సెల్ యాప్ ద్వారా రైతులు ఎలా ఉపయోగించాలి అవగాహన కార్యక్రమన్ని గుండుమాల్ మండల స్పెషల్ ఆఫీసర్ రంగారావు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, నిపుణులు రైతులకు పంటల సాగు, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ, పంటల దిగుబడి పెంపుపై సూచనలు అందించారు.

అదే విధంగా వనమహోత్సవం కార్యక్రమంలో రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని తెలిపారు. రైతులు తమ పొలాల వద్ద, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి కె.తిరుపతి, ఉప సర్పంచ్ కుమ్మరి సాయప్ప, పంచాయతీ కార్యదర్శి అచ్చన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## యూరియా బూక్ కాకపోతే అధైర్య పడొద్దు



**శివ్వంపేట, ఆగస్ట్ 25 (జనంసాక్షి):** సెల్ ఫోన్ లో ఉన్న యాప్ ద్వారా యూరియా బుక్ కాకపోతే రైతులు అధైర్య పడవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట లోని రైతు వేదిక లో మంగళవారం రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ ఫెర్టిలైజర్ అప్ లో యూరియా ఎలా బుక్ చేసుకోవాలో ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రవేణి, ఆయా గ్రామా రైతులు పాల్గొన్నారు.

## పాముకాటుతో యువకుడి మృతి



**పెద్దశంకరంపేట, ఆగస్టు 25 (జనంసాక్షి):** పాముకాటుతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట మండలశీ జమున నాయక్ తాండ పంచాయతీ పరిధిలోని ఇస్రానాయక్ తండాలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న మూడావత్ నరేష్ (29)ను పాము కాటువేయడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో మార్గమధ్యంలోనే నరేష్ మృతి చెందాడు. నరేష్‌ను పాము కాటువేయడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడు నరేష్ ఆటో నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న నరేష్‌ను కోల్పోవడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన



**మెదక్ టౌన్, ఆగస్టు 25 (జనంసాక్షి):** మెదక్ రైతువేదికలో ఫ్రేమ్‌వర్క్ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు సమన్వయం పాటించి అవసరానికి మేరకే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు.కార్యక్రమంలో ఏఈఓ కిరణ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 30న జాతీయస్థాయి క్యాడెట్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికలు



**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి):** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు పంకజ్ సింగ్, మనేందర్ పాల్ సింగ్, డాక్టర్ మాక్స్‌వెల్ సైక్లింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈనెల 30 మక్తల్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి రోడ్ సైక్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం తెలిపారు. ?మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మకుంట – కొత్త గార్లపల్లి రోడ్డులో 8 నుండి 11 సంవత్సరాల లోపు బాలబాలికలకు 2 కిలోమీటర్ల రోడ్ సైక్లింగ్ పోటీలు జరుగుతాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లోని బండ్లగూడ (నాగోల్) పరిధిలో జరిగే 'ప్రథమ క్యాడెట్ జాతీయ స్థాయి సైక్లింగ్ ఛాంపియన్‌షిప్' పోటీలకు పంపుతామని ఆయన వెల్లడించారు. జాతీయస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న వారికి సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు విలువైన పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు (మెడల్స్) అందజేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు లభించిన ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సమస్యపై సత్వర స్పందన..

- **నీటి ఇబ్బందులకు పరిష్కారం చూపిన మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్**



**మెదక్, టౌన్, ఆగష్టు 25 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని 15వ వార్డులో స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ సత్వరమే స్పందించి బోరు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు.

వార్డులోని బోరు వినియోగానికి వీలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని వారు మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ఆయన మంగళవారం 15వ వార్డులో పర్యటించి, పనిచేయకుండా ఉన్న బోరును స్వయంగా పరిశీలించారు.

అనంతరం సంబంధిత మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి బోరు మరమ్మతు పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. సిబ్బంది మరమ్మతులు పూర్తి చేయడంతో బోరు తిరిగి వినియోగంలోకి వచ్చింది. దీంతో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఉపశమనం లభించింది.ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణ స్పందనతో వ్యవహరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్‌పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## బెజ్జంకిలో ఘనంగా మెగా వన మహోత్సవం



**బెజ్జంకి, ఆగస్టు 25 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా బెజ్జంకి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం మెగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్,ఉపసర్పంచ్ దుమాల మహేష్‌తో పాటు,వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో యూరియా కొరత లేదు: ఏవో రాంప్రసాద్



**టేక్మాల్, ఆగస్టు 25 (జనసాక్షి):** టేక్మాల్ మండలంలో రైతులకు సరిడే యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయాధికారి రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం టేక్మాల్ రైతు వేదికలో రైతులకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్‌పై అవగాహన కల్పించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన మేరకే ఎరువులను వినియోగించేలా ప్రభుత్వం ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని రాంప్రసాద్ కోరారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- **పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డిపిఓ యాదయ్య**



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 25 (జనంసాక్షి):** గ్రామాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను సకాలంలో పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించాలని సూచించారు. . కాగా పెద్ద శంకరంపేటలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీలో పలు అంశాలపై పనులపై విచారణ నిర్వహించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సాయిబాబా. ఎంపీడీవో క్రాంతికుమార్ ఎంపీఓ జాకీర్ హుస్సేన్. పేట సర్పంచ్ జంగం రేణుక. పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం! పర్యావరణాన్ని రక్షిద్దాం

- **ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్**



**నంగునూర్, ఆగస్టు 25 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నంగునూర్ జూనియర్ కాలేజీ ఆవరణలో మంగళవారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కే. శివకోటి కలిసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్,, ఫీల్డ్ అసిస్టెంట్ దేవులపల్లి నర్సింగరావు, బీనబోయిన అశోక్, రాగుల అశోక్, సిద్రం భాను, సీఏలు జహీర్,స్వప్న, సుజాత, లావణ్యతో పాటు గ్రామస్థాయి సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## పుస్తెలతాడు చోరీ కేసు ఛేదించిన మెదక్ టౌన్ పోలీసులు నిందితుడు అరెస్ట్..

- **రూ.4.50 లక్షల విలువైన బంగారు ఆభరణం స్వాధీనం**

**మెదక్ టౌన్, ఆగస్టు 25 (జనంసాక్షి):** వృద్ధురాలి ఇంట్లోకి అర్ధరాత్రి చొరబడి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కెళ్లిన చోరీ కేసును మెదక్ టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ పట్టణ సీఐ మహేష్ తెలిపారు. మెదక్ పట్టణంలోని సాయినగర్ కాలనీకి చెందిన 68 ఏళ్ల బాలెశెట్టి సులోచన ఒంటరిగా నివాసం ఉంటున్నారు. ఈ నెల 22/23 తేదీల అర్ధరాత్రి సుమారు 2.40 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంటి తలుపు కొట్టాడు. సులోచన తలుపు తెరవగానే నిందితుడు బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు తెలిపారు.

చోరీకి గురైన బంగారు ఆభరణం విలువ సుమారు రూ.4.50 లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి కుమారుడు బాలెశెట్టి సంతోష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 378/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విచారణలో నిందితుడు చాకలి మొగులయ్య (34), తండ్రి చంద్రయ్య, తోగిట గ్రామం, హవేలీ ఘనపూర్ మండలంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సులోచన ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కెళ్లినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.




చోరీ చేసిన బంగారాన్ని విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మెదక్ పట్టణానికి వస్తుండగా పోలీసులకు పట్టుబడినట్లు వెల్లడించారు. నిందితుడిపై గతంలో ఆటో దొంగతనం, రేషన్ బియ్యం అక్రమ తరలింపునకు సంబంధించిన కేసులు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడి నుంచి చోరీకి గురైన బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు మెదక్ టౌన్ పోలీసులు వెల్లడించారు. వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడు చోరీ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసుల పనితీరుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# టీజీఐఐసి డైరెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసిన రైతులు

- **ఈ పాటికే నిమ్జ్‌కు 580 ఎకరాల మేర భూములు కోల్పోయాం**
- **టీజీఐఐసికి 353 ఎకరాల మేర భూములు ఇచ్చే ప్రసక్తే లేదు**

**న్యాల్‌కల్, ఆగస్టు 25 (జనంసాక్షి):** జాతీయ పెట్టుబడులు ఉత్పాదకమండలి ( నిమ్జ్ ) ప్రాజెక్టు, పరిశ్రమల ఏర్పాటు కోసం ఈ పాటికే 580 ఎకరాల మేరకు సారవంతమైన భూములను కోల్పోయాం. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం టిజిఐఐసి కి 353 ఎకరాల మేరకు భూ సేకరణ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఎంత మాత్రం సరికాదని, సారవంతమైన భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు స్పష్టం చేశారు. మంగళవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ లతో కలిసి.. న్యాల్ కల్ మండలం, హద్నూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు నేరుగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు దృష్టికి నేరుగా





విన్నవించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 20 నుండి నేరుగా సర్వే నెంబర్ 67 వరకు దాదాపు180 గురు రైతులకు చెందిన 353 ఎకరాల పట్టా భూమిని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు, ఇతరత్రా అవసరాల ఏర్పాటు కోసం భూములను స్వీకరించేందుకు చర్యలు చేపట్టడాన్ని తప్పుపడుతూ మాజీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి.. స్థానిక రైతుల సమస్యలను టీజీఐఐసీ డైరెక్టర్ వీరారెడ్డితో చరవాణిలో మాట్లాడుతూ.. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించాలని కోరారు. అనంతరం.. ఎమ్మెల్యే, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పలువురు రైతులు నేరుగా హైదరాబాద్ లోని టీజీఐ ఐసి ప్రధాన కార్యాలయానికి వెళ్లి డైరెక్టర్ వీరారెడ్డికి నేరుగా వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన డైరెక్టర్.. త్వరలోనే పూర్తి వివరాలను సేకరించి సమస్యను పరిష్కరించేందుకు దృష్టి సారిస్తానని రైతులకు సూచించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, రైతులు రాజ్ కుమార్, సంగారెడ్డి, సిద్దారెడ్డి, సంతోష్ రెడ్డి, వీరారెడ్డి, అంజుమాన్, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్‌పై రైతులకు అవగాహన



**నర్సాపూర్, ఆగస్టు 25(జనంసాక్షి):** ఎరువుల బుకింగ్, పంపిణీ ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించేందుకు నర్సాపూర్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (FFS) యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు (ADA) సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారిణి దీపికతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు FFS యాప్ ద్వారా ఎరువుల బుకింగ్, స్టాక్ లభ్యత పరిశీలన, రైతు వివరాల నమోదు, ఫేస్ ఆథెంటికేషన్ తదితర అంశాలపై ప్రాయోగికంగా అవగాహన కల్పించారు. రైతులు FFS యాప్‌ను సద్వినియోగం చేసుకుని ఎరువుల బుకింగ్, పంపిణీ ప్రక్రియలో వ్యవసాయ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ాజూలు మోహన్, దుర్గాప్రసాద్, తేజస్విని, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# పవర్ బ్యాంక్ పేలి విద్యార్థికి తీవ్ర గాయాలు

- **చార్జింగ్‌లో ఉండగానే ఒక్కసారిగా పేలుడు..**
- **నాలుగో తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలు**



**కోహీర్, ఆగస్టు 25 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని కొత్తూర్ (డి) ప్రభుత్వ పాఠశాలలో పవర్ బ్యాంక్ అకస్మాత్తుగా పేలడంతో నాలుగో తరగతి విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. కొత్తూర్ (డి) గ్రామానికి చెందిన నరేష్, శ్రీదేవి దంపతుల కుమారుడు వై. రాకేష్ పాఠశాల లో చదువుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పవర్ బ్యాంక్ ఒక్కసారిగా పేలడంతో విద్యార్థి శరీరంపై కాలిన గాయాలయ్యాయి. పేలుడు శబ్దంతో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పేలుడు ధాటికి రాకేష్ పొట్ట, కాళ్లతో పాటు శరీరంలోని పలు భాగాల్లో గాయాలయ్యాయి. ముఖ్యంగా చార్జింగ్‌లో ఉన్న సమయంలో పవర్ బ్యాంకులను వేడి ప్రదేశాల్లో ఉంచడం, దెబ్బతిన్న లేదా ఉబ్బిన బ్యాటరీలను వినియోగించడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలను పాఠశాలలకు తీసుకువచ్చే విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# వైభవంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాలు

- **కోలాహలంగా బోనాల ఊరేగింపు**





**జడ్చర్ల, ఆగస్టు 25 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. ఏటా శ్రావణ మాసంలో ఆనవాయితీగా నిర్వహించే బోనాల పండుగను స్థానిక ప్రజలు, భక్తులు హర్షాతిరేకాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే పోచమ్మ దేవాలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళలు సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు ధరించి, భక్తిశ్రద్ధలతో సిద్ధం చేసిన బోనాలను శిరస్సున ధరించి ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు, డప్పు వాయిద్యాల మోతలు, భక్తజనుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగింది. బోనాల ఉత్సవాల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వేర్వేరుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల వద్దకు విచ్చేసిన నేతలకు నిర్వాహకులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా కలిసికట్టుగా జరుపుకోవాలని కోరుతూ నేతలు ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జగదేవ్ పూర్ రైతువేదికలో

# రైతు నేస్తం దృశ్యశ్రవణం

- **వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు**



**జగదేవ్ పూర్ ఆగస్టు 25 (జనంసాక్షి):** జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం ఎపిసోడ్-104 లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు హాజరైన ఈ రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పి జె టి ఏ యు నిపుణులు దృశ్య శ్రవణం ద్వారా రైతులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా రైతు వేదిక ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏవో వసంతరావు, ఏ ఈ ఓ లు సమత శరణ్య, క్రాంతి కుమార్, ఆర్ ఏ డబ్ల్యు ఈ పి విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

- **ఆర్ఎస్ఎస్ మండల కార్యవాహ బెజగం సురేష్ పిలుపు**

**బెజ్జంకి,ఆగస్టు 25(జనంసాక్షి):** ఆర్ఎస్ఎస్ బెజ్జంకి ఖండ ఆధ్వర్యంలో ఆగస్టు 27న నిర్వహించనున్న రక్షాబంధన్ ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్ ఎస్ మండల కార్యవాహ బెజగం సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ధర్మం, సమాజం, సంస్కృతి పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న రక్షాబంధన్ ఉత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు.బెజ్జంకి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఐక్యత,సోదరభావం పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని కోరారు.

# దాతల ఔదార్యంతో శంకు చక్రాలు ఏర్పాటు



**శివ్వంపేట, ఆగస్ట్ 25(జనంసాక్షి):** శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని అటవీ గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం కొండ పై స్వామి వారి ముందు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి కి చెందిన దాతలు వడపర్తి రాములు స్రవంతి ల సహకారం, వారి యొక్క ఔదార్యంతో శంకు చక్ర నామాలు బోర్డ్ లైటింగ్ ను మంగళవారం ఏర్పాటు చేసి దానిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి సారా శ్రీనివాస్ ఆలయ అర్చకులు విద్యాకార్ చారి, సిబ్బంది ఎస్. నరసింహారెడ్డి, భక్తులు ఉన్నారు.

# కుర్తివాడ ఇసుక రూ. 2.59 లక్షలు



**పాపన్నపేట, ఆగస్టు 25 (జనంసాక్షి):** గత నెల కుర్తివాడ మంజీరా నది పరివాహక ప్రాంతంలో అధికారులు సీజ్ చేసిన ఇసుకకు వేలం నిర్వహించారు. మంగళవారం కుర్తివాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ వేలం పాటలో ఎస్.సత్యనారాయణ 462 క్యూబిక్ మీటర్లకు గాను ఒక క్యూబిక్ మీటర్‌కు రూ. 562 చొప్పున రూ. 2.59 లక్షలకు అత్యధిక ధర పలికి ఇట్టి ఇసుక పై హక్కు దక్కించుకున్నట్లు తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. రెవెన్యూ ఆర్ఐ శరత్,గ్రామ సర్పంచ్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ అండ



**తెలకపల్లి, ఆగస్టు 25, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బాషమోని నరేందర్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలిచిందని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. వైద్య ఖర్చుల కోసం రూ.2.50 లక్షల మంజూరైన ఎల్‌ఓసీ లెటర్‌ను మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సహాయం అందించినందుకు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సదాశివపేట
## మున్సిపాలిటీలో ఘనంగా వన మహోత్సవం



సదాశివపేట, ఆగస్టు 25(జనంసాక్షి): సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వ ర్యంలో 7వ వర్డ్ డబల్ బెడ్ రూమ్ వద్ద పట్టణ ప్రకృతి వనంలో వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడమే మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్తు తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పరిసరాలు, రహదారుల వెంట, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ శివాజీ, మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల నరసింహులు, పులి మామిడి మమత, నాయకులు గారల తుల్జారామ్, రహమాద్, ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా యాప్‌పై రైతులకు అవగాహన

- ఎరువుల పంపిణీలో పారదర్శకతే లక్ష్యం
- ఎఫ్‌ఎఫ్‌ఎస్ విధానంతో సబ్సిడీ ఎరువుల విక్రయాలు



చిలప్‌చేడ్, ఆగస్టు25 (జనంసాక్షి): మండలంలోని రైతు వేదికలో యూరియా యాప్, ఎఫ్ఎఫ్ఎస్ (Framework for Fertilizer Sale) విధానంపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన డిజిటల్ విధానం, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వ్యవసాయ అధికారులు వివరించారు.రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా కొత్త విధానానికి సహకరించాలని కోరారు. నమోదు, క్యూఆర్ కోడ్, ఎరువుల కొనుగోలు తదితర అంశాలపై సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు వంశీ, కృష్ణవేణి, రైతులు సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

- మొక్కలు నాటిన సర్పంచులు, అధికారులు



ఊర్కొండ, ఆగస్ట్ 25 (జనంసాక్షి); ఊర్కొండ మండలంలోని పలు గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచులు మండల అధికారుల ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ లు పిలుపునిచ్చారు.గ్రామాన్ని పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేసి, హరితహారంలో భాగస్వాములు కావాలని కోరారు. ఉరుకొండ పేట గ్రామంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీ ఓ లక్ష్మణ్ నాయక్, గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జకినాలపల్లి గ్రామంలో సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్, ఆర్ ఐ రాఘవేందర్, సర్వేయర్ శివరంజన్, పంచాయతీ సెక్రటరీ ముస్తఫా, జిపిఓ సునీత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి
- మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళా మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో డీఎఫ్ఓ జో.జి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో వన మహోత్సవం కింద 31 లక్షల 95 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు .19 లక్షల 43వేల 654 మొక్కలు నాటి 60.83 %.శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు కు బాటలు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థినిలు అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందించడమే లక్ష్యం

- సోమక్కపేటలో ఘనంగా వనమహోత్సవం
- 500 ఈతమొక్కలు నాటిన అధికారులు, గ్రామస్తులు



చిలప్‌చేడ్, ఆగస్టు25(జనంసాక్షి): మండలంలోని సోమక్కపేట గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గులాం ముస్తఫా సూచనల మేరకు గ్రామ సర్పంచ్ బెస్త దుర్గాచలం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్ర మంలో భాగంగా సుమారు 500 ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పీఅండ్ఈఎస్ఐ రాఘవేంద్రరావు, అరుణ, గ్రామ సర్పంచ్ బెస్త దుర్గాచలం, గ్రామ కార్యదర్శి మోహన్, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాలని అధి కారులు, గ్రామ పెద్దలు ప్రజలకు సూచించారు.

## ఆకునూరును ప్రకృతి గ్రామంగా తీర్చిదిద్దాలి

- గ్రామ సర్పంచ్ కొమ్ము రవి
- వెయ్యి మొక్కలు నాటిన పాలకవర్గం, విద్యార్థులు



చేర్యాల, ఆగస్టు 25 (జనంసాక్షి): ఆకునూరును ప్రకృతి గ్రామంగా తీర్చిదిద్దా లని, అందుకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకు నూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆకునూరు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొమ్ము రవి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. 25 మంది విద్యార్థుల రెండు మొక్కల చొప్పున దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ స్తులు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి పచ్చదనం గ్రామంగా తీర్చిదిద్ది పర్యావర ణాన్ని పరిరక్షించాలని కోరారు. చెట్ల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శనిగరం వీరస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ కరీముద్దీన్, ఉపసర్పంచ్ కదారి పల్లవి-భాస్కర్, వార్డు సభ్యురాలు అందె లక్ష్మి, సూర అనిత-సంపత్, తాటికొండ శేఖర్ యాదవ్, జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు అందె అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు బక్కోని జయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ మంత పురి లక్ష్మణ్, గ్రామస్తులు షేక్ ఎక్రమద్దీన్, శెట్టె మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టా భూములను
# 22-A లో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదు

- 22-A నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్; భారీ ఎత్తున ధర్నాకు పిలుపు
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఆగ్రహం



అమీన్‌పూర్, ఆగస్టు 25 (జనంసాక్షి): ప్రభుత్వ భూములు ప్రభుత్వానికి, పట్టా భూములు ప్రజలకు చెందాలని హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కావాలనే ఉద్దేశపూర్వకంగా పట్టా భూములను సైతం 22-A నిషేధిత జాబితాలో చేర్చి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... అమీన్‌పూర్‌లో గత 30 ఏళ్ల క్రితం వేసిన హెచ్ఎండిఏ (HMDA) లేఅవుట్ భూములతో పాటు ఇతర నివాస ప్రాంతాలను 22-A లో చేర్చడం అత్యంత దారుణమన్నారు. అప్పట్లో హెచ్ఎంటీ ఉద్యోగులు కష్టపడి ప్లాట్లు కొనుగోలు చేస్తే, ఇప్పుడు రిజిస్ట్రేషన్ల కోసం సీసీఎల్ఏ (CCLA) కార్యాలయానికి వెళ్తే అవి 22-A లో ఉన్నాయని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనికోసం కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వాలంటూ సామాన్య ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు జీవితాంతం 20 నుండి 30 ఏళ్లు కష్టపడి ఒక ఇల్లు కట్టుకుంటే, అత్యవసర సమయాల్లో వాటిని అమ్ముకుందామన్నా 22-A వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచిత్రంగా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఉన్న హెచ్ఎండీఏ స్థలాన్ని, ఇక్రిశాట్ (ICRISAT) పక్కన ఉన్న లేఅవుట్లను, పటేల్‌గూడలోని పీపీహెచ్ కాలనీ లేఅవుట్‌లను కూడా 22-A లో పెట్టడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. పీపీహెచ్ కాలనీలో గతంలో హెచ్ఎండీఏ అనుమతులు ఇచ్చిందని, అక్కడ అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇప్పటికే 24 ప్లాట్లలో 20 ప్లాట్లు రిజిస్ట్రేషన్లు పూర్తయినా, మిగిలిన వాటిని ఇప్పుడు 22-A లో పెట్టి ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. అధికారుల వద్ద, ప్రభుత్వ రికార్డుల్లో ఏది పట్టా భూమి, ఏది ప్రభుత్వ భూమి అనే స్పష్టమైన వివరాలు ఉన్నప్పటికీ, ప్రజలను మళ్లీ దరఖాస్తులు చేసుకోమనడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజలను క్షోభకు గురిచేస్తున్న 22-A నిషేధాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై పెద్ద ఎత్తున అమీన్‌పూర్ నుంచి ధర్నా చేపట్టి ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని, బాధిత ప్రజలందరికీ అండగా ఉంటామని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు కోహెడ గురుకుల పాఠశాల విద్యార్థులు




కోహెడ, ఆగస్టు25 (జనంసాక్షి): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ తెలిపారు. అండర్ 14 విభాగంలో బి లో ఎల్ రిశ్విత్ కుమార్ ప్రథమ స్థానం, అండర్ 14 విభాగంలో హై జంప్‌లో జె.యశ్వంత్ ద్వితీయ స్థానం అండర్ 18 విభాగంలో షార్ట్ పుట్ పి అరవింద్ ప్రథమ స్థానం లాంగ్ జంప్‌లో టి.పవన్ చారి ద్వితీయ స్థానం అండర్ 20 విభాగంలో షార్ట్ పుట్లో కే రామచరణ్ ప్రథమ స్థానంలో తమ ప్రతిభను చాటారు ఈ నెలలో 26,27 తేదీలలో హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరుకానునట్లు కన్నా కళాశాల ప్రిన్సిపల్ జి అన్నపూర్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్స్, పి ఈ టి ప్రవీణ్ అలాగే ఉపాధ్యాయులు అభినందించారు.

## హుసేల్లిలో వన మహోత్సవానికి శ్రీకారం



న్యాల్‌కల్, ఆగస్టు 25 (జనంసాక్షి): పచ్చదనం, పరిశుభ్రత.."వన మహోత్సవ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని హుసెల్లి గ్రామంలో పలు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రేవంత్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితరులు గ్రామంలోని పలుచోట్ల దాదాపు 100కు పైగా పలు మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యత సమీపంలోని ప్రతి ఒక్కరిపై ఉందని, నాటిన మొక్కలను కాపాడు కునేందుకు దృష్టి సారించాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండపాక మండల వార్డు సభ్యుల అధ్యక్షునిగా రాశుల రేఖ నరేందర్



కొండపాక, ఆగస్టు 25 (జనంసాక్షి): కొండపాక మండల వార్డు సభ్యుల సంఘం అధ్యక్షునిగా మండలంలోని అంకిరెడ్డి పల్లి సభ్యురాలు రాసుల రేఖ నరేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు మంగళవారం దుద్దేడ ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించి సంఘం అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో పాటు వివిధ హోదాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేఖా నరేందర్‌లు మాట్లాడుతూ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదేవిదంగా వార్డు సభ్యుల హక్కుల కోసం పోరాటం చేస్తానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి తండాలో ఘనంగా వానమహోత్సవం



నారాయణపేట, ఆగస్టు 25(జనంసాక్షి): నారాయణపేట మండలం బోయిన్ పల్లి తండాలో మంగళవారం సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ఘనంగా వానమహోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు గౌర్పూంచించారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావ రణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వన మహోత్సవాలను విజయవంతం చేశారు. ఈ.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, జిపిఓ జ్యోతి, అంగనవాడి టీచర్ కౌసల్య, ఆశావర్కర్ విజయలక్ష్మి, మాజీ పిత్యానాయక్ వార్డు సభ్యులు కల్యా నాయక్ మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్. తూల్యా నాయక్, వెంకయ్య గోపాల్ నాయక్, కృష్ణ నాయక్ కమలమ్మ. శాంతమ్మ. పారీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి): మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి మండలం సవాయిగూడెంలోని అటవీ శాఖ ప్రకృతి వనాన్ని సందర్శించిన కలెక్టర్, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్క నాటారు.

ఈ సందర్భంగా వన మహోత్సవం ప్రాధాన్యతను వివరించిన కలెక్టర్, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లాకు నిర్దేశించిన 17 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కలు వాతావరణ సమతుల్యత, భూగర్భ జలాల పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

**నీటి కుంటలతో భూగర్భ జలాల పెంపు...**

అనంతరం నాచహళ్లి గ్రామంలో రైతు విజయ్ వ్యవసాయ భూమిలో వి.బి.జి. రామ్‌జీ పథకం కింద నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ పరిశీలించారు. వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకోవడం ద్వారా నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాలను రీచార్జ్ చేయవచ్చన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై అనిశ్చితి ఉన్న నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫామ్‌పాండ్ల నిర్మాణాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని పంటలకు నీటి లభ్యతను మెరుగుపరచుకోవాలని తెలిపారు. రైతు పొలంలో కూడా కలెక్టర్ మొక్క నాటి, వ్యవసాయ భూముల వద్ద విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ, మొక్కల పెంపకాన్ని సమన్వయంతో చేపట్టడం ద్వారా పర్యావరణంతో పాటు వ్యవసాయానికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి..

- వెన్నచేడ్, సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య





గండీడ్, ఆగస్టు 25 (జనంసాక్షి): వనమహోత్సవంలో భాగంగా, గండీడ్ మండలంలోని,వెన్నచేడ్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం. గ్రామ సర్పంచ్, గుర్రాల నవనీత చెన్నయ్య, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఆమె మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మొకలు నాటి సంరక్షించాలి. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి. గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని, వెన్నచెడు గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య పేర్కొన్నారు. అనంతరం మహ్మదాబాద్ మండలంలోని, గాధిర్యాల్ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, కృష్ణవేణి, పాఠశాల విద్యార్థులతో కలిసి,మొక్కలు నాటారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రవికాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బోయిని పుష్పలత, మాజీ సర్పంచ్, బోయిని గోపాల్, జి చంద్రయ్య,వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి



జడ్చర్ల, ఆగస్టు 25 (జనంసాక్షి): వన మహోత్సవంలో భాగంగా జడ్చర్ల మినీ గురుకులంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. జడ్చర్ల మినీ గురుకులంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఇఓ) వెంకట్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) విజయ్, సహాయ ప్రోగ్రామ్ అధికారి (ఏపిఓ) విజయ్ భాస్కర్, సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... పర్యావరణ సమతుల్యత, స్వచ్ఛమైన గాలి, పచ్చదనం సాధనకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షిస్తూ అవి పెద్ద వృక్షాలుగా ఎదిగేలా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గురుకుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని భారీ మొక్కల పెంపకం (మాస్ ప్లాంటేషన్) కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతం, 24వ వార్డు ఎల్లమ్మ దేవాలయం పరిసరాల్లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంశీ చారి, నాయకులు రఘు, మాజీ ఎంపీటీసీ అశోక్ యాదవ్, వార్డు అధికారి రమేష్, కృష్ణయ్య, కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈఈ) అశోక్, మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొని స్వయంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు బాధ్యతను చాటుకున్నారు.

## సుంకులమ్మ తల్లికి ఘనంగా బోనాలు



చిన్నంబావి, ఆగస్టు 25 (జనంసాక్షి): చిన్నంబావి మండలంలోని పలు గ్రామాల్లో సుంకులమ్మ తల్లి బోనాల పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు. ఆలయాల వద్ద సుంకులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తూ, అమ్మ వారిని కొలుస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబాల్లో సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని భక్తులు కోరుకున్నారు. బోనాల కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, యువత, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు సమన్వయంతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యార్థుల గొంతుకై గద్వాల గలం..

- నాంపల్లిలో దీక్ష !



**గద్వాల, ఆగస్టు 25(జనంసాక్షి):** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షలో జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు చేపట్టిన దీక్షకు మద్దతుగా గద్వాల జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, బకాయిలు విడుదల చేయకపోవడంతో కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆరోపించారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మర్రి బాపురెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఏక్బోటే, సీనియర్ నాయకులు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లికి నివాళి అర్పించిన వామపక్ష నేతలు

**నారాయణపేట, ఆగస్టు 25(జనంసాక్షి):** రైతాంగ ఉద్యమ నేత సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డికి నారాయణపేట జిల్లా వామపక్ష పార్టీల నేతలు మంగళవారం ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో బి.వెంకట్రామ రెడ్డి, హన్మేశ్, గోపాల్, బలరామ్ తదితరులు ఉన్నారు.



## క్రీడలతో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి: కలెక్టర్ ప్రియాంక




**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సరస్వతీ దేవి విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. "బేటీ బచావో–బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా క్రీడల శాఖ సహకారంతో నారాయణపేట మినీ స్టేడియంలో కౌమార బాలికల జిల్లా స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్ నిర్వహించారు. కలెక్టర్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని పట్టుదలతో ముందుకు సాగడమే క్రీడాస్ఫూర్తి అన్నారు. బాలికలను రక్షించడంతో పాటు నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం అందరి బాధ్యత అన్నారు. నారాయణపేటను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్యయాదవ్‌తో కలిసి ధన్వాడ, మక్తల్ కేజీబీవీ జట్ల కబడ్డీ, నర్వ కేజీబీవీ, జ్యోతిబా పూలే నర్వ కళాశాల జట్ల ఖోఖో పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలోని 25 జూనియర్, 4 డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 600 మంది బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొన్ని దశాబ్దాలుగా మారని అడ్డాకుల పోచమ్మ గుడి నేటికీ ముస్తాబైన వేళ

- ఆనందంలో అడ్డాకుల ప్రజలు
- ప్రజల కళ నెరవేర్చిన సర్పంచ్ దశరథ రెడ్డి



**అడ్డాకుల, ఆగస్టు 25 (జనంసాక్షి):** శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 25 నుంచి 27 వరకు వైభవంగా నిర్వహించనున్నారు 28న ఉదయం 10 గంటలకు బోనాలు బయలుదేరి నూతన దేవాలయానికి చేరుకోనున్నాయి. గతంలో పోచమ్మ దేవాలయం గ్రామానికి సుమారు కిలోమీటర్ దూరంలో పెద్ద చెరువు సమీపంలో ఉండేది అక్కడికి బోనాలు తీసుకెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో భక్తులు ముఖ్యంగా ఆడపడుచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు గత ఏడాది చెరువులోకి నీరు చేరడంతో ఆలయం నీట మునిగింది దీంతో భక్తులు ఆలయానికి ఎదురుగా ఒడ్డునే బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకునేవారు కానీ కొన్ని దశాబ్దాలుగా మారని అడ్డాకుల పోచమ్మ గుడి "కళ "సర్పంచ్ దశరథ రెడ్డి వచ్చాక అడ్డాకుల" దశ "మారుస్తున్నాడు అని ప్రజలు అనుకుంటున్నారు. అంతేకాకుండా యువత ప్రేమతో పిలుచుకునే పేరు దశ. దశ అనేది పేరుకు తగ్గట్టే అడ్డాకుల దశను మారుస్తున్నాడు. ఎంతో మంది సర్పంచులు పదవులు చేసిన కానీ అడ్డాకుల పోచమ్మ గుడి ఊర్లోకి తీసుకొచ్చి గుడిని కట్టాలని ఏ ఒక్క సర్పంచికి ఆలోచన రాలేదు కానీ ప్రస్తుత అడ్డాకుల సర్పంచ్ దశరథరెడ్డి కట్టుదిట్టంగా కళాఖండిగా పట్టు వదలని విక్రమార్కుడిల్లా ఈరోజు అడ్డాకుల ఊరు దగ్గర్లో పోచమ్మ గుడిని నిర్మించడం జరిగింది. కానీ ఈరోజు సంతోషకరమైన విషయం ఏమిటి అంటే మన ఊరు దగ్గర్లో పోచమ్మ గుడిని నిర్మించడం చాలా సంతోషం ముఖ్యంగా మహిళలు చాలా సంతోషపడుతున్నారు. ఏదో ఒక రోజు ఒక నాయకుడు వస్తాడు అని ఏదో చేస్తాడు అని అంటారు అది అబద్ధం అని, అనుకుంటారు. దాన్ని నిజం అని నిరూపించిన అడ్డాకుల ప్రథమ పౌరుడు దశరథ రెడ్డి అంతేకాకుండా అతను గెలిచినప్పటి నుండి ఈరోజు వరకు ప్రతిరోజు ప్రతినిత్యం ఊరు సమస్యలపైనే అతని దృష్టి ఇక్కడ ఏ పని ఉన్నా తక్షణమే కంప్లీట్ చేసేదాకా అతను నిద్రపోడు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి.పాటిల్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25(జనంసాక్షి):**
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పచ్చదనం పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించి అవి ఎదిగేలా చూడాలని సూచించారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని అందించాలంటే నేటి నుంచే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలి" అని ఎస్పీ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనం వేసే ప్రతి అడుగు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. వన మహోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువతతో పాటు ప్రతి కుటుంబం పచ్చదనం పెంపొందించడంలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఏవో కృష్ణయ్య, సీఐ శంకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, ఎస్సైలు రమేష్, రామ్‌లాల్, ఆర్ఎస్సైలు శివాజీ, గౌస్ పాషాతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## నవాబుపేటలో బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి

- ఆలయ పరిసరాల్లో సర్పంచ్ శ్రమదానం



**నవాబుపేట, ఆగస్టు 25 (జనంసాక్షి)** మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీ (గురువారం) జరగబోయే శ్రీశ్రీశ్రీ గ్రామపోచమ్మ బోనాల పండుగకు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పండుగను పురస్కరించుకుని మంగళవారం ఆలయ పరిసరాలను నవాబుపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి గీతా రాణి సుధాకర్ చారి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు స్థానిక నాయకులు స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోనాల పండుగను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాం

**గోపాల్‌పేట, ఆగస్టు 25 (జనంసాక్షి):** గోపాల్‌పేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వివిధ రకాల 30 మొక్కలను నాటారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్రోళ్ల స్వప్న, మండల విద్యాధికారి ఎస్. చంద్రశేఖర్, గ్రామ సెక్రటరీ బాలరాజు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీప్తి, స్థానిక వార్డు సభ్యులు, సీఆర్‌పీ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.



**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించి, వాటి పెరుగుదలకు అవసరమైన నీరు అందించాలని సూచించారు. పచ్చని చెట్లతో పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా మారడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జనంసాక్షి న్యూస్‌కు స్పందించిన అడ్డాకుల మండల అధికారులు

**అడ్డాకుల, ఆగస్టు 25 (జనంసాక్షి):**
ఆగస్టు 7 నాడు అడ్డాకుల గ్రామపంచాయతీ సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని బిసి కాలనీలోని అడ్డాకుల నుండి పెద్ద మునగల్చేడు వెళ్లే దారిలో సిసి రోడ్డు డ్రైనేజీ ధ్వంసమై వాహనాలు రాకపోకలు ప్రజలు వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురైతున్నారనే వార్త జనంసాక్షి పత్రికల్లో ప్రచూరించడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు గ్రామ సర్పంచ్ పనులను చేపట్టి వాటిని సరి చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా సరి చేయలేని పని ఈ సర్పంచ్ వచ్చాక అతి త్వరలో సరి చేసినందుకు కాలనీవాసులు వాహనదారులు ఆనంద వ్యక్తం చేస్తూ అధికారులకు సర్పంచికి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.



# మొక్కలు నాటడం నిరంతర బాధ్యతగా భావించాలి: కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు. మొక్కలు నాటడాన్ని కేవలం కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని సూచించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని 7వ వార్డు గాయత్రినగర్‌లో మున్సిపాలిటీ లే అవుట్ ఖాళీ స్థలంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్యయాదవ్‌తో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం కోసం పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని బతికించే బాధ్యత తీసుకోవాలన్నారు.

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఖాళీ స్థలాలను గుర్తించి పచ్చదనంతో నింపాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి మొక్కను కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించాలని, నాటిన మొక్కలకు నీరు, రక్షణ అందుతున్నాయా లేదా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మొక్కలు నాటిన సంఖ్య కంటే బతికిన మొక్కల సంఖ్యే విజయానికి కొలమానం కావాలి అని స్పష్టం చేశారు. ట్రీగార్డులు ఏర్పాటు చేసి పశువుల నుంచి రక్షణ కల్పించాలని, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పచ్చదనం పెంపుతో వాతావరణ సమతుల్యత, భూగర్భ జలాలు, జీవ వైవిధ్యం, గాలి నాణ్యత మెరుగుపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెప్మా మహిళా సమాఖ్య సభ్యులు రైస్‌మిల్ మంజూరు చేయాలని కోరగా, అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ శంకర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, అటవీ శాఖ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీలో బీఎల్ఓలు నిర్లక్ష్యం వహించవద్దు

- **అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్**



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ ఓటర్లకు, వివరాల్లో తేడాలు ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసుల పంపిణీ, పరిష్కార ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, క్లియరెన్స్ ప్రక్రియపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న బీఎల్ఓలు, సూపర్‌వైజర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు కీలక సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా పారదర్శకత, నాణ్యత సాధించడంలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్లకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

**నోటీసులను సకాలంలో అందజేయాలి...**

జారీ చేసిన ఎస్ఐఆర్ నోటీసులను క్షేత్రస్థాయిలో సంబంధిత ఓటర్లకు సకాలంలో అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నోటీసులు అందించిన అనంతరం అవసరమైన వివరాలను సక్రమంగా సేకరించి, సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.

నోటీసులకు సంబంధించి ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలను నిబంధనల ప్రకారం వేగవంతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రక్రియలో ఎలాంటి జాప్యం చేయకుండా నిర్దేశిత గడువులోగా అన్ని కేసులను క్లియర్ చేయాలని ఆదేశించారు.

**ఓటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలి...**

క్షేత్రస్థాయిలో పరిశీలన సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసులు, తదుపరి చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్లకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు.

నిర్దేశిత గడువు ముగిసేలోగా నోటీసుల పంపిణీ, పరిశీలన, పరిష్కార ప్రక్రియను పూర్తి చేసి, సంబంధిత నివేదికలను అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. బీఎల్ఓ సూపర్‌వైజర్లు తమ పరిధిలోని బీఎల్ఓల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా వన మహోత్సవం



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** వన మహోత్సవంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీగా మొక్కలు నాటడంతో పాటు నీటి, మట్టి సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి గ్రామంలో టీబీ ఆసుపత్రి మార్గం పక్కన నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, పెర్కొలేషన్ ట్యాంకులు, మినీ పెర్కొలేషన్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడంతో పాటు నేలకోతను అరికట్టేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు ఫారెస్ట్ కాంప్లెక్స్, వివిధ మున్సిపల్ ప్రాంతాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వన మహోత్సవం కేవలం అటవీ శాఖకు మాత్రమే పరిమితం కాదని, గ్రామీణాభివృద్ధి, మున్సిపాలిటీలు, పరిశ్రమల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఇతర జిల్లా స్థాయి అధికారులు కూడా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కరోజే సుమారు 70 వేల మొక్కలు, గద్వాల జిల్లాలో 32 వేలు, నారాయణపేటలో 7 వేలు, వనపర్తిలో 15 వేలకు పైగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాంబాబు వెల్లడించారు. ప్రజలు, మహిళా సంఘాలు, ఎన్‌జీవోలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో భాగస్వాములవుతున్నారని తెలిపారు.

పాఠశాల విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్రా నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డి. జకిరుద్దీన్, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి సంరక్షించాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస**
- **మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం**

**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి):**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు పిలుపునిచ్చారు. మక్తల్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల లో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

?పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిజబెత్ రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మక్తల్ పట్టణాన్ని హరిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజయ్య, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ టి.పద్మారావు, మాగనూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు రహీం పటేల్, వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ మొహమ్మద్ ఫయాజ్, కోఆప్షన్ మెంబర్ ఉసాముద్దీన్ లాలా, నాయకులు నీలప్ప ముదిరాజ్, అమర్ రెడ్డి, గోవింద్ రావు, బి.శంశుద్దీన్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక



**రాజోలి, ఆగస్టు 25 (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజోలి మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంచార్జి దండోరా భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి గద్వాల జిల్లా ఇంచార్జి బుర్రి సతీష్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై, మాదిగల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడిగా రాజు, అధికార ప్రతినిధిగా ఏలియా, ప్రధాన కార్యదర్శులుగా దేవన్న, ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా దేవదాస్, రాజశేఖర్, శేఖర్, కోశాధికారిగా శేఖర్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా లవాన్, నవీన్, వెంకటేష్, శాంతిరాజు, సహాయ కార్యదర్శులుగా విజయ్, భీసన్న, రాబర్ట్, ప్రేమరాజు, దేవరాజు, కార్యవర్గ సభ్యుడిగా గోవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలి

- **మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్**



**రాయికోడు, ఆగస్టు 25 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అధికారులు వేగవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడివో యమ్ ఏ, షరీఫ్ తో కలిసి ఉపాధి హామీ పథకం అమలు తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జగదీష్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల సూచనలు, ఆదేశాల మేరకు ఉపాధి హామీలో చేపట్టనున్న అభివృద్ధి పథకాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఆయా గ్రామాల్లోని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీ ఓ సంతోష్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రమేష్, ఈసీ విష్ణువర్ధన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన గ్రామపంచాయతీ పాలకవర్గం



**ధన్వాడ, ఆగస్టు 25 (జనంసాక్షి):** వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ధన్వాడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దత్తాత్రేయ గుట్ట వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పి.జ్యోతి రామచంద్రయ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూజారి నర్సింహులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ఏపీఓ, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## వనపర్తి జిల్లా అధికారుల బృందం ఉప్పునుంతల పీఏసీఎస్ సందర్శన

**ఉప్పునుంతల (జనంసాక్షి):** ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా వనపర్తి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ఉన్నతాధికారుల బృందం నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సేవలను అధికారులు పరిశీలించారు.

ఈ పర్యటనలో నాగర్‌కర్నూల్ జిల్లా సహకార అధికారి, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి సహకార అధికారి రఘునాథరావు, సూపరింటెండెంట్ మధు, వనపర్తి జిల్లా సహాయ రిజిస్ట్రార్లు విజయభాస్కర్‌రెడ్డి, రమేష్ బాబు, శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్ జిల్లా సహాయ డొమైన్ నిపుణుడు తరుణ్‌తేజ్, వనపర్తి జిల్లా సహాయ డొమైన్ నిపుణురాలు ప్రియదర్శిని పాల్గొన్నారు.





**ఆధునిక వసతుల పరిశీలన:** ఉప్పునుంతల సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన వేరుశనగ వొలిచే యంత్రం, డిజిటల్ తూకం కాటాలను అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం పనులను కూడా పర్యవేక్షించారు.

**రైతు సేవలపై వివరణ:** అనంతరం సంఘ కార్యాలయాన్ని సందర్శించిన అధికారులకు ఉప్పునుంతల పీఏసీఎస్ సీఈఓ సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ సేవలను వివరించారు. పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బంగారు రుణాలతో పాటు నాణ్యమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయంలో డ్రోన్ సేవలు, గ్రామీణ ప్రజలకు పౌర సేవలు అందించే కామన్ సర్వీస్ కేంద్రం ద్వారా అందుతున్న సేవలను వివరించారు.

ఉప్పునుంతల పీఏసీఎస్ సాధించిన ప్రగతి, రైతులకు అందిస్తున్న బహుముఖ సేవలను చూసి వనపర్తి జిల్లా అధికారులు, సీఈఓల బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ పర్యటన తమ జిల్లాలో సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## ఆర్బీఐ కేంద్ర బోర్డులో సయ్యద్ అక్బరుద్దీన్ నియామకం



**పటాన్‌చెరు, ఆగస్టు 25 (జనంసాక్షి):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కేంద్ర బోర్డులో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారత మాజీ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ పార్ట్‌టైమ్, అనధికారిక డైరెక్టర్‌గా నియమితులయ్యారు. నాలుగేళ్ల కాలపరిమితి కలిగిన ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చింది.

క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదంతో కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం అండర్ సెక్రటరీ కుందన్ నాథ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అక్బరుద్దీన్‌తో పాటు యానీ జార్జ్ మాథ్యూ, జనమేజయ కుమార్ సిన్హా కూడా ఆర్బీఐ కేంద్ర బోర్డులో పార్ట్‌టైమ్ అనధికారిక డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

అక్బరుద్దీన్ నియామకంపై గీతం యాజమాన్యం, కౌటిల్యా స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

1985 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారి అయిన అక్బరుద్దీన్ మూడు దశాబ్దాలకు పైగా దౌత్య రంగంలో సేవలందించారు. 2016 నుంచి 2020 వరకు న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా పనిచేశారు. అంతకు ముందు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధిగా, వియన్నాలోని అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

కైరో, రియాద్, జెద్దాలో పనిచేసిన ఆయనకు పశ్చిమాసియా వ్యవహారాలపై విశేష అనుభవం ఉంది. 2015 భారత్-ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశానికి ముఖ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. ఐరాసలో ఉగ్రవాద నిరోధం, వాతావరణ మార్పు, సుస్థిర అభివృద్ధి, అంతర్జాతీయ శాంతి భద్రతల అంశాల్లో భారత ప్రయోజనాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రస్తుతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్‌గా సేవలందిస్తున్నారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్, ఆగస్టు 25(జనంసాక్షి):** నర్సాపూర్ అర్బన్ పార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అటవీ క్షేత్రాధికారి జి. దివ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై మొక్కలు నాటారు. మునిసిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్‌తో పాటు గురుకుల్ పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అడవులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చెట్ల పెంపకం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. విద్యార్థులు తమ పుట్టినరోజు సందర్భంగా తప్పనిసరిగా ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాం సింగ్, ఎఫ్ఎస్ఓలు సాయిరాం, కలిముద్దీన్, రాజమణి, బీట్ అధికారులు రజిని, రమ్యతో పాటు అటవీ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లెల్ల ఫణిందర్



**సిద్దిపేట, ఆగస్టు 25(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లెల్ల ఫణిందర్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తీసుకురావడం, ఐటిఐలతో విలీనం చేయడం వల్ల వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు, ఈసెట్ ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థి సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదని, వెంటనే జీవో 97ను రద్దు చేసి, ఖాళీ లెక్చరర్ పోస్టులు భర్తీ చేసి, ల్యాబ్ సదుపాయాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నగర కార్యదర్శి తరుణ్, ఎఫ్ ఎస్ కన్వీనర్ అజయ్, శ్రీకాంత్, పవన్, ఆదిత్య, మోహన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవాయిలో మొక్కలు నాటిన సర్పంచ్



**మల్దకల్, ఆగస్టు 25 (జనంసాక్షి):** వన మహోత్సవంలో భాగంగా మంగళవారం అమరవాయి గ్రామంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తుమ్ కృష్ణారెడ్డి హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉప సర్పంచ్ రంగన్న,ఏపీవో సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి, వార్డు సభ్యులు నాగన్న, ఎల్లప్ప, వెంకటన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ గ్రామంలో 528 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మల్లేశం గౌడ్



**కొల్చారం, ఆగస్టు 25 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి మంజూరైన 528 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కార్డులను అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి నేరుగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పేద కుటుంబాలకు ఆహార భద్రత మరింత భరోసా కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న, జీపీఓ నస్రీన్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి కెనాల్ పరిధిలో రూ.కోట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణ

- నష్టపరిహారం తీసుకున్నా.. మళ్లీ కెనాల్ భూమిలోనే దుక్కులు
- భవిష్యత్ అవసరాలకు భూమి లేకుండా చేస్తున్నారని మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి మండిపాటు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**రేవల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా నాగపూర్, రేవల్లి వైపు వెళ్లే కెనాల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భూమి ఆక్రమణకు గురవుతోందని రేవల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శివరాం రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. నాగపూర్ గ్రామానికి చెందిన ఎక్కే జమ్ములు అనే రైతుకు చెందిన పొలం కెనాల్ నిర్మించే క్రమంలో ముంపునకు గురైంది. దీనికి సంబంధించి ప్రభుత్వం సదరు రైతుకు ఇప్పటికే పూర్తి స్థాయిలో పరిహారాన్ని అందజేసింది. అయితే, పరిహారం అందుకున్నప్పటికీ, ఆ రైతు కెనాల్ వెంట ఉన్న భూమిని మరల చదును చేస్తూ, దున్నుతున్నాడని శివరాం రెడ్డి ఆరోపించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంక్షేమ పథకాల భవనాలు లేదా ఇతర ప్రజావసరాలకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టాల్సి వస్తే, ఇప్పుడు ఆక్రమణకు గురవుతున్న భూమి తీవ్ర అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరిహారం పొందిన భూమిని కళ్లముందే చదును చేస్తూ ఆక్రమిస్తుంటే, సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు చూడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కెనాల్ వెంట ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని, ఆక్రమణలను వెంటనే అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు... అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**కొల్చారం, ఆగస్టు 25 (జనంసాక్షి):** అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండల తోనే ప్రభుత్వ భూమిలో మట్టి అక్రమ రవాణా కొనసాగుతోందని కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని హనుమాన్ బండల మూలమలుపు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో పెద్ద ఎత్తున మట్టిని తవ్వి తరలిస్తున్నారని వారు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా పగలు, రాత్రి తేడా లేకుండా జేసీబీలతో మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలోని పెద్ద గుట్టను తవ్వి మట్టి తరలిస్తున్నారని తెలిపారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని కోరారు.

**సామాన్యుడికి ఓ న్యాయం.. మట్టి తరలింపుదారులకు మరో న్యాయమా?**

ఇంటి నిర్మాణ అవసరాలకు ఒకటి, రెండు ట్రాక్టర్ల మట్టి తీసుకెళ్లినా అనుమతులు లేవంటూ అధికారులు అడ్డుకుంటున్నారని గ్రామ యువకులు తెలిపారు. అయితే భారీ స్థాయిలో మట్టి తరలిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రోడ్ల గుంతలు పూడ్చేందుకు మట్టిని తరలిస్తున్నామనే పేరుతో కొందరు స్థానిక నాయకులు సిండికేట్‌గా ఏర్పడి



వ్యవహారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు.

**ఫిర్యాదులు చేసినా స్పందన లేదంటూ ఆరోపణలు**

ప్రభుత్వ భూమి నుంచి మట్టి తరలింపుపై పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని గ్రామస్తులు తెలిపారు. తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరు మంజూరు చేశారనే వివరాలను అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్రమాలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**రాజాపూర్, ఆగస్టు 25(జనంసాక్షి):**
మహబూబ్‌నగర్ జిల్లాలో శ్రావణ మాసంలో మొదలైన పోచమ్మ బోనాలు శ్రావణ మాసం చివరి వరకు అన్ని గ్రామాల్లో జరుగుతాయి. హైదరాబాద్ లో ఆషాడ మాసంలో బోనాలు మొదలై, తెలంగాణా మొత్తం శ్రావణ మాసం వరకు గ్రామ దేవతలైన పోచమ్మ,కోట మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డిగూడ, రాజాపూర్, ముదిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాలు జరిగాయి.

# పూరి గుడిసెలు లేని గ్రామాల స్థాపనే లక్ష్యం.. ఎమ్మెల్యే కసిరెడ్డి

**వెల్దండ, ఆగస్టు 25 (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గంలో పూరి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చి దిద్దడమే తన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నా మని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి స్పష్టం చేశారు. మంగళ వారం వెల్దండ మండల పరిషత్



కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పూరి గుడిసెలు గల 17 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరి కిషన్ నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్,వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,ఎంపీడీవో సులోచన,తహసిల్దార్ కార్తీక్ కుమార్,కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేసమల్ల కృష్ణ, రాజశేఖర్,సర్పంచులు మొక్తాల రమేష్,గున్యా నాయక్,జక్కుల శిరీష వెంకటేష్ యాదవ్, సంగీత శేఖర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య,శ్రీను నాయక్, పోలే మీసాల అంజయ్య, తిరుగుడు మంజుల రాజు, హౌసింగ్ ఏఈ పల్లవి, మండల యూత్ అధ్యక్షులు భరత్ గౌడ్, ఈదులపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం: రాధాకృష్ణ శర్మ

- **ప్రజా పాలన కాదు.. ప్రజా కంటక పాలనగా రేవంత్ రెడ్డి పాలన నడుస్తుంది**

**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా రైతులు సాగునీటి కోసం ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ విమర్శించారు. ఇది ప్రజాపాలన కాదని, ప్రజాకంటక పాలనగా మారిందని ఆరోపించారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, నాయకులతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత పదేళ్లుగా రిజర్వాయర్ల జిల్లాగా ఉన్న సిద్దిపేట ప్రస్తుతం సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు పాదయాత్ర చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎల్లంపల్లిలో 27 టీఎంసీలు, మిడ్‌మానేరు రిజర్వాయర్‌లో 20 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ నీటిని పంపింగ్ చేయకపోవడం దారుణమన్నారు.

నీటిని ఎత్తిపోస్తే అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లను నింపి రైతులకు సాగునీరు అందించవచ్చని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై విమర్శలు చేయడం కంటే రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.




గతంలో కరువు ప్రాంతంగా ఉన్న సిద్దిపేటను కాళేశ్వరం ప్రాజెక్టుతో పచ్చని ప్రాంతంగా మార్చిన ఘనత కేసీఆర్, హరీశ్‌రావుకే దక్కుతుందని అన్నారు.

తక్షణమే రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే హరీశ్‌రావు లేఖలు రాశారని, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరుబాట పడతామని, అవసరమైతే మిడ్‌మానేరు వద్దకు వెళ్లి నిరసన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మెదక్ హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి పటిష్ట చర్యలు

**మెదక్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి):** మెదక్ జిల్లా చారిత్రక, పర్యాటక వైభవాన్ని నలుదిక్కులా చాటేలా లోగో, బ్రాండింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన తొలి విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో 10 ఎజెండా అంశాలపై చర్చించారు.







ఏడుపాయల వనదుర్గ భవానీ దేవాలయ ప్రాంగణంలో రూ.7 కోట్లతో 12 కాటేజీల నిర్మాణానికి స్థల సేకరణ పూర్తయిందని, నిర్మాణ బాధ్యతలను టూరిజం, జిల్లా పంచాయతీ శాఖలకు అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెదక్ కోట అభివృద్ధిలో భాగంగా సెక్యూరిటీ గార్డులు, టూరిస్ట్ గైడ్లు, హౌస్‌కీపింగ్, టికెటింగ్, పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ప్రభుత్వ స్థలాలను గుర్తించి రక్షణ కంచెలు ఏర్పాటు చేసి పార్కింగ్‌కు వినియోగించాలని సూచించారు. మెదక్ కోట, ఏడుపాయల, పోచారం, వేల్పుగొండ, నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో ఫుడ్‌కోర్టులు, అవసరమైన చోట మొబైల్ ఫుడ్ వాహనాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెదక్ కోట సందర్శనకు పెద్దలకు రూ.20, పిల్లలకు రూ.5 టికెట్ ధర నిర్ణయించినట్లు వెల్లడించారు. సందర్శకుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనం ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించింది.

స్వదేశీ దర్శన్ పథకంలో మెదక్ కోట, పోచారాన్ని కేంద్ర బృందం పరిశీలించిందని, అనుమతులు లభిస్తే రూ.100 కోట్ల నిధులతో పర్యాటక అభివృద్ధి చేపట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందిన రూ.57 లక్షల్లో రూ.5 లక్షలు సీసీటీవీలకు, రూ.21 లక్షలు మరమ్మతులు, వసతుల కోసం కేటాయించినట్లు చెప్పారు.

జిల్లా నుంచి ఐదుగురు టూరిస్ట్ గైడ్‌లకు శిక్షణ కొనసాగుతోందని, హోమ్‌స్టేలకు స్వయం సహాయక మహిళా సంఘాలను గుర్తించి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో యూరియా యాప్ పై రైతులకు అవగాహన

- **FFS యాప్ లో సాంకేతిక సమస్యలపై రైతుల సందేహాల నివృత్తి**
- **సన్న వరి రకాలపై రైతులకు అవగాహన : జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్**
- **డిజిటల్ క్రాప్ సర్వేలో రైతులు తప్పనిసరిగా పాల్గొనాలి**
- **పంట వివరాల ఆధారంగానే కొనుగోళ్లు: వ్యవసాయ శాఖ**

**రామాయంపేట,ఆగస్టు 25 (జనంసాక్షి):**
రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు FFS (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాప్ వినియోగం, సాంకేతిక సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కల్పించి, వారి సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సన్న వరి బోనస్‌కు అర్హత కలిగిన ఏడు సన్న వరి రకాలపై రైతులకు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన సన్న వరి రకాలకు చెందిన విత్తనాలను ఏ డీలర్ వద్ద కొనుగోలు చేసినా, రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.





**డిజిటల్ క్రాప్ సర్వేపై సూచనలు:**

ప్రతి గ్రామంలో ఒక ప్రైవేట్ వాలంటీర్‌ను నియమించి డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాలంటీర్లు పంట పొలాల సర్వేకు వచ్చినప్పుడు రైతులు స్వయంగా పొలాల వద్ద ఉండి పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదయ్యే పంట వివరాల ఆధారంగానే భవిష్యత్తులో పంటల కొనుగోలు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్, ఏఈఓలు ప్రవీణ్, సాయికృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి భంగం కలగకుండా ఈద్ మిలాద్ ర్యాలీలు: ఎస్పీ

- ఈద్ మిలాద్ ఉన్ నబీ ర్యాలీ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి
- ముస్లిం మత పెద్దలు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్


**సంగారెడ్డి, ఆగస్టు 25 (జనంసాక్షి)** ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ర్యాలీలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచిస్తూ, ముస్లిం మత పెద్దలు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., పీస్ మీటింగ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈద్ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. ఒకరి మత సంప్రదాయాలను మరొకరు గౌరవించుకున్నప్పుడే మత సామరస్యం నెలకొంటుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించామని, ర్యాలీల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.



వాట్సాప్ గ్రూపుల్లో సర్క్యులేట్ అయ్యే ఫేక్/ఫార్వర్డ్ మెసేజ్‌లను నమ్మవద్దని, తమకు వచ్చిన మెసేజ్‌లో వాస్తవం ఎంత ఉందో నిర్ధారించుకున్న తర్వాతే ఇతరులకు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. ఏదైనా ఫార్వర్డ్ మెసేజ్‌పై అనుమానం ఉంటే సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫార్వర్డ్ మెసేజ్‌ల ద్వారా అనవసర గొడవ లు, అల్లర్లకు కారణమయ్యే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

# వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ.40.94 లక్షలు: ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు25 (జనంసాక్షి):**
నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి మొత్తం రూ.40.94 లక్షల విలువైన ఏడు అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. జిల్లా కలెక్టర్ డి ఎం ఎఫ్ టి చైర్‌పర్సన్ ఆదర్శ్ సురభి ఈ నెల 21న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిధులను కేటాయించారు. గోపాల్‌పేట మండలం పోల్‌కేపాడు గ్రామంలోని స్థానిక పాఠశాల భవనంలో మూడు అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయి. వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ బాలికల హాస్టల్-Aలో కాంపౌండ్ వాల్‌కు గేట్, ఇతర మిగిలిన పనులకు రూ.1 లక్ష, వాటర్ స్టోరేజ్ సంప్, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి రూ.2 లక్షలు, GI షీట్ల రూఫింగ్‌తో కిచెన్ షెడ్ నిర్మాణానికి మరో రూ.2 లక్షలు కేటాయించారు. అదేవిధంగా హాస్టల్ తాగునీటి అవసరాల కోసం బోర్‌వెల్ డ్రిల్లింగ్, సబ్‌మెర్సిబుల్ మోటార్ పంప్, అవసరమైన ఇతర సామగ్రి కోసం రూ.1.50 లక్షలు మంజూరు చేశారు. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జి జి హెచ్ సిటీ స్కాన్ కేంద్రానికి వచ్చే రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం పేషెంట్ వెయిటింగ్ షెడ్ నిర్మాణానికి రూ.94 వేల నిధులు కేటాయించారు. వనపర్తి



ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్‌లో వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మళ్లించేందుకు రీచార్జ్ పిట్స్ నిర్మాణానికి రూ.3.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వర్గం అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు.

# బీచుపల్లి మత్స్యకారులకు సేఫ్టీ పరికరాలు అందించాలి



**ఎర్రవల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** బీచుపల్లి పుణ్యక్షేత్రంలో కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పర్యాటకులను రక్షించేందుకు మత్స్యకారులకు సేఫ్టీ పరికరాలు అందించాలని కోరుతూ మత్స్యకారులు వినతిపత్రం అందజేశారు. కృష్ణా తీరంలో స్నానాలు, అస్థికల నిమజ్జనం, వినాయక, దుర్గామాత నిమజ్జనాల సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడే ఘటనలు జరుగుతున్నాయని, వారిని కాపాడేందుకు మత్స్యకారులు నిత్యం సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సేఫ్టీ జాకెట్లు, రెస్క్యూ బోటు, తాళ్లు, వలలు తదితర రక్షణ సామగ్రి సమకూర్చాలని అధికారులను ఆదేశించారని, వాటిని త్వరగా అమలు చేయాలని కోరారు. స్వచ్ఛత, గ్రామ అభివృద్ధి సమావేశంలో ఈవో పురేందర్, పంచాయతీ కార్యదర్శి అరుణ, సర్పంచ్ విజిత, ఉపసర్పంచ్ నాగరాజులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ కబంధ హస్తం.. రైతుఆత్మహత్యాయత్నం!

గట్టు, ఆగస్టు 24 (జనం సాక్షి) గట్టు మండలం సల్కాపురం గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. క్రషర్ బ్లాస్టింగ్ కారణంగా తన పొలంలోని బోరు పూడిపోయి, 3 ఎకరాల వరి పంట నష్టపోయానని ఆవేదనతో రైతు యేసు పురుగుల మందు తాగాడు. బ్లాస్టింగ్ ధాటికి బోరు పూర్తిగా పాడై నీరు అందక పంట ఎండిపోయిందని, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని సెల్ఫీ వీడియోలో తన బాధను వెళ్లగక్కుతూ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం.
ప్రస్తుతం రైతు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అనుమతులు లేని అక్రమ క్రషర్ ను వెంటనే మూసివేసి చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మాచర్ల ప్రకాష్ డిమాండ్ చేశారు. బాధిత రైతుకు న్యాయం చేయాలని, నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఘటనపై గ్రామంలో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అక్రమ క్రషర్ల వల్ల రైతుల బోర్లు, ఇళ్లకు పగుళ్లు వస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బ్లాస్టింగ్ వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడు బీపీ మండల్

- శ్రీ వి.హనుమంతరావు ప్రభుత్వ సలహాదారులు




**మహబూబ్ నగర్ ప్రతినిది, ఆగష్టు 25(జనంసాక్షి):**
సామాజిక న్యాయం కోసం, వెనుకబడిన తరగతుల (బాదీజ) అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు బీపీ మండల్ (బింధ్యేశ్వరి ప్రసాద్ మండల్) అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి,ప్రభుత్వ సలహాదారులు వి హనుమంతరావు అన్నారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, డిసిసి ప్రధాన కార్యదర్శులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, పాతూరి రమేష్, తాహెర్, నాయకులు జహీర్ అక్తర్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, గోవింద్ యాదవ్, చందు యాదవ్, తిరుపతి నాయక్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో రక్తదాన శిబిరం




**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 25(జనంసాక్షి):**
ప్రపంచ బంధుత్వ దినోత్సవం, బ్రహ్మకుమారీస్ పూర్వ ముఖ్య ప్రశాసిక దాదీ ప్రకాశ్ మణి 19వ పుణ్యతిథిని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ కేంద్రం సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విశ్వ బంధుత్వ రక్తదాన మహాభియాన్‌లో భాగంగా జరిగిన ఈ శిబిరంలో 17 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.
ఈ కార్యక్రమంలో వైద్య బృందం రక్తదాతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తాన్ని సేకరించింది. ప్రముఖులు, సేవాకేంద్ర సభ్యులు, యువత, స్థానికులు, సామాజిక కార్యకర్తలు కలిపి సుమారు 60 మంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు "ఒకే రక్తం - ఒకే మానవత్వం - ఒకే ప్రపంచ కుటుంబం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.
ఆరోగ్యవంతులైన అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు సహకరించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో కూన వేణుగోపాల్, యేసయ్య, డాక్టర్ సింధు, డాక్టర్ వెంకట్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చిట్యాల గ్రామ అధ్యక్షుడిగా దయ్యాల రాజు



**చేర్యాల, ఆగస్టు 25 (జనంసాక్షి):** కాంగ్రెస్ చిట్యాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా దయ్యాల రాజు ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు స్థానిక సర్పంచ్ జానకి కృష్ణలీలస్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. చిట్యాల గ్రామ శాఖ అధ్యక్షులుగా దయ్యాల రాజు, ఉపాధ్యక్షులు బందీగా శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కొడారి కుమార్, కార్యదర్శిగా మోకు శ్రీనివాస్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అన్ని వర్గాల ప్రజలకు ఫలాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎన్నికకు కృషి చేసిన మండల అధ్యక్షులు మంజ మల్లేశం, గ్రామ సర్పంచ్ జానకిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గద్వాల నల్లకుంట శివాలయం ప్రారంభోత్సవం



**గద్వాల, ఆగస్టు 25 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని నల్లకుంట శివాలయం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున దేవాలయ నిర్మాణం రాతి కట్టడంతో పూర్తయింది. ఆలయ ప్రారంభోత్సవం, శివలింగ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా పూర్తయ్యాయి. సోమవారం ఆలయ నిర్మాణానికి సహాయం చేసిన దాతలు వెంకటాద్రి రెడ్డి దంపతులు, మేక సోంపల్లి ప్రభాకర్ రెడ్డి దంపతులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లకుంట శివాలయ కమిటీ చైర్మన్, కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్ రాములు టీచర్, కుమ్మడం గోపాలు, కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి, కార్యదర్శులు అల్లంపల్లి వెంకటేష్, కొత్త కృష్ణయ్య, అర్జున్ రావు, నల్లారెడ్డి, పరమాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు 100 మొక్కలు నాటాలి



**రాజాపూర్, ఆగస్టు 25(జనంసాక్షి):** రాజాపూర్ మండల పరిధిలోని తిరుమాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు నిర్వహించిన వనమహోత్సవం 100 మొక్కలు నాటె కార్యక్రమానికి గ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ విజయ కుమారీ పాల్గొని విజయ వంతం చేసినారు. పర్యావరణ పరిరక్షణ, ఓజోన్ పోర సంరక్షణ, భవిష్యత్ తరాలకు మనం మంచి వాతావరణాన్ని అందించడానికి మొక్కల పెంపకం ఎంతో అవసరమని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ సుధాకర్, ఎంపీఈఓ, గ్రామ సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, ఉప సర్పంచ్ రామచందర్, గ్రామ పెద్దలు, మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేశారు.

## పాలమూరు కరువు ప్రాంతాల అభివృద్ధికి కృష్ణా జలాలే పరిష్కారం - ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

- పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తిచేయాలి, డిండి నీటి తరలింపు రద్దు చేయాలి - మహా ధర్నాలో డిమాండ్

**మహబూబ్‌నగర్, బ్యూరో ఆగష్టు 25(జనంసాక్షి):** పాలమూరు జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే కృష్ణా జలాలను పంట పొలాలకు పారించాల్సిందేనని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణమండపం వద్ద ధర్నా చౌక్ లో ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. కృష్ణా జలాల్లో పాలమూరుకు రావలసిన న్యాయమైన వాటా కోసం గతంలో జలసాధన ఉద్యమాలు జరిగాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలం కావడం వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీటిని తరలించడం రెండు జిల్లాల ప్రజల మధ్య వైషమ్యాలు రేపడమే అవుతుందన్నారు. పాలమూరు ప్రజల సాగునీటి పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు



పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ప్రభుత్వంతో చర్చిస్తానని, పెండింగ్ ప్రాజెక్టుల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరుకు నష్టం కలిగించే డిండి లిఫ్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించి, ఉదండాపూర్ నుంచి కాలువ లిఫ్ట్ పనులు పూర్తి చేయాలని, ఆర్డీఎస్ వాటా నీటిని పొలాల్లోకి పారించాలని కోరారు.

## గర్లబండ తండా రోడ్డు వేస్తారా.. ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా?

- మాజీ ఎం.పి.పి.కృష్ణా నాయక్
- రోడ్లపై గిరిజనుల వారి నట్లు నటి వినూత్న నిరసన

**ఖిల్లా ఘనపురం, ఆగస్టు 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని షాపూర్ నుండి గర్లబండ తండా వరకు వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతలమయంగా మారిందని, వర్షాలకు ఆ గుంతలలో నీరు చేరి కుంటలను తలపిస్తున్నాయని స్థానిక గిరిజన తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణమైన రోడ్డు పరిస్థితిపై స్థానిక మండల నాయకులు, తండా వాసుల ఆధ్వర్యంలో నీటితో నిండిన రోడ్డుపై వరి నట్లు నాటి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ. కృష్ణ నాయక్ మాట్లాడుతూ... షాపూర్ నుండి రాకపోకలు సాగించే వాహనాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, ద్విచక్ర వాహనదారులు ఎన్నోసార్లు రోడ్డుపై పడి గాయపడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కాలం గడుస్తున్నప్పటికీ, ఈ రోడ్లను బాగుచేసే బాధ్యత ప్రభుత్వ నికి ఎమ్మెల్యే మెగారెడ్డి కి లేదా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే స్పందించి గర్లబండ తండా రోడ్డుమార్గాన్ని బాగుచేసి, వాహనదారుల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలన్నీ మా గిరిజనుల తండల ప్రజలు అందరూ ముట్టడిస్తామని హెచ్చరించారు.



ఆయన మాట్లాడుతూ, సోమవారం కర్నేతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం చేసినారు అని ఆ మంత్రి రాక పొగ అసలు ఈ ప్రాజెక్టుకు ఎలాంటి సంబంధం లేని మంత్రుల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు ఎలా నిర్వహిస్తారంటూ మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ.పి.తో పాటు బిఆర్ఎస్ .పార్టీ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య,సర్పంచ్ మాన్య నాయక్,చిన్న ఆంజనేయులు గౌడ్,మాజీ జడ్ పి టి సి సమ్య నాయక్, ప్రతాప్, కుర్మయ్య,తండా మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి కాలుష్యం నివారించండి

- వనమహోత్సవంలో వివిధ శాఖల అధికారులు



**మిడ్జిల్, ఆగస్టు 25 (జనంసాక్షి):** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంశ్రీశీ వైద్య అధికారులు. ప్రభుత్వ జూనియర్ కళాశాల. ఇంటర్ విద్యాధికారి రమణి. రాణి పెట్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ వెంకట్ రాములు. ఆయా శాఖల అధికారుల ఆదేశాల మేరకు రుణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయా కార్యాలయాలు పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీర్జా, డాక్టర్ గౌతమి . అదేవిధంగా ఎంఈఓ వెంకట్రాములు. ఇంటర్ విద్యాధికారి రమణి. ఆయా గ్రామాల సర్పంచ్ లతో కలిసి వనమాచో కార్యక్రమం నిర్వహించారు. సిహెచ్ఓ ఆయుబ్ ఖాన్ ,ఫార్మసిస్ట్ శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మోహన్, హెల్త్ అసిస్టెంట్ దేవయ్య, స్టాఫ్ నర్స్ ఉమా, సావిత్రి అయ్యా శాఖల సిబ్బంది పాల్గొన్నారు .

## కాంగ్రెస్ మోసాలపై బీఆర్ఎస్ సమరభేరి

- సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు నియోజకవర్గవ్యాప్తంగా నిరసనలు
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను దగా చేసిందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.



మక్తల్ పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు, లూటీలపై వినూత్న రీతిలో ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రైతుబంధు, రైతుబీమా వంటి అనేక సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేశామని చిట్టెం గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో విద్యుత్, యూరియా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలులో అవినీతి రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి. నరసింహ గౌడ్, మాజీ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, మక్తల్ పట్టణ మాజీ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, నర్వ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ శివరాజ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివప్ప, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## హద్నూర్ కళాశాలలో ఉత్సాహంగా స్వాగతోత్సవ వేడుక





**న్యాల్‌కల్, ఆగస్టు 25, (జనంసాక్షి):** మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు స్వాగతోత్సవ వేడుకను ఉల్లాసంగా, ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ లాం మేరీ ఆధ్వర్యంలో.. ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు.. మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వాగతోత్సవ వేడుక ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అర్జున్, సదాలక్ష్మి, రాజాసింగ్, జగదీశ్వర్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, కవిరాజు, సిద్దయ్య, సోనీ, బాల్రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయి బిజెపి లడాయి నిరాహార దీక్షలో పాల్గొన్న బైండ్ల సత్యనారాయణ

**మెదక్ టౌన్, ఆగష్టు 25, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తలపెట్టిన ఫీజు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ పాల్గొని సంఘీభావం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. దీక్షలో కిసాన్ మోర్చా కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో పాల్గొన్నట్లు ఆయన వివరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు బకాయిలు విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేస్తు న్నామన్నారు.లేని ఎడల బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరుగుతుందనీ ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీ ఆకుల ప్రభాకర్, శ్యామ్,రమేష్, ఉపాధ్యక్షుడు రాజు, శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు చంద్రన,కార్తీక్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బాల్ లింగం,శ్రీకాంత్ మెదక్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు గోవిందరాజు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు
# ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం



**రామాయంపేట,ఆగస్టు 25 (జనంసాక్షి):** రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూరైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పర్వతాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తార్య నాయక్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణకు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు భద్రతతో పాటు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తార్య నాయక్, ఉపసర్పంచ్ కట్ట ఈశ్వర్, సెక్రటరీ లక్ష్మీ, పీఆర్ఏఈ సల్మాన్ ,ఎవీ చందన,టీచర్ మాధవి కాముని సంతోష్, దప్పు స్వామి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నఘనపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో..



**కొల్చారం, ఆగస్టు 25 (జనంసాక్షి):** కొల్చారం మండలం చిన్నఘనపూర్ గ్రామంలో పేదలకు ఆహార భద్రత కల్పించే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ ఓ జ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేర్యాలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కొమ్మూరి




**చేర్యాల, ఆగస్టు 25 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వ అందించే సంక్షేమ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. చేర్యాల పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని
# మర్యాద పూర్వకంగా కలిసిన మల్దకల్ సర్పంచ్



**మల్దకల్, ఆగస్టు 25 (జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సర్పంచ్ యు చిట్టెమ్మ గోపాల్,వెంటవార్డ్ మెంబర్లు తిమ్మప్ప,రమేష్,ఎర్నాకి మల్దకల్,బజారన్న,ఉప్పరి శీను,ఎరుపుల తిమ్మప్ప, బూడిది నర్సింలు,బోస్కే రాజు,పెద్ద కర్రెప్ప, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ కొంకతినరేందర్, నాయకి మధు,తిమ్మప్ప, అజయ్,ఉప్పరి నారాయణ,కృష్ణమూర్తి, వెంకటేష్, ముక్కరి నాగరాజు, తిమ్మరాజు,తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా వనమహోత్సవం

## వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి ఆగస్టు 25 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా అందరూ శ్రమించాలని డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖాళీ స్థలాలలో మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, సకాలంలో వర్షాలు కురవడానికి చెట్లే ప్రధాన ఆధారం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే బాధ్యతను కూడా స్థానిక ప్రజలు, యువత తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు . ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు లేదా శుభకార్యాల సందర్భాల్లో కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ ప్రేమికులుగా మారాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ ,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,కౌన్సిలర్ లు శ్రీకాంత్ గౌడ్, వంశీ, సంగీత మహేష్, రమేష్,అశ్విన్ , కాంగ్రెస్ నాయకులు శివుడు,గడ్డం రాజు, ప్రవీణ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దాచారంలో ఘనంగా వన మహోత్సవం

- గౌడ కుటుంబాలకు ఈత మొక్కల పంపిణీ.
- ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన అధికారులు



**బెజ్జంకి,ఆగస్టు 25,(జనంసాక్షి):** 75వ వన మహోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో దాచారం గ్రామంలో మంగళవారం సర్పంచ్ బైర మానస రాజేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్స్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగే సతీష్,ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాలరాజు,సభ్యులు బొడిగే సంపత్‌కుమార్, బొడిగే రాజయ్య, ఒల్లాల పరశురాములు,బొడిగే సంపత్,మాల్యాల శంకర్, వడ్లకొండ నందన్, బొడిగే కొండయ్య, రేనేశ్, వార్డు సభ్యుడు గాదగోని అశోక్‌తో పాటు గౌడ సంఘ సభ్యులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కోహిర్‌లో హరిత సందడి..





**కోహిర్, ఆగస్టు 25 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడేలా చేయాలనే సంకల్పంతో కోహిర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'వనమహోత్సవం-2026' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ సంస్థల ఆవరణల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో హరిత సందడి నెలకొంది.

మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మెప్మా బృందం, పొదుపు సంఘాల మహిళలు, మున్సిపల్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని పచ్చదనం పెంపునకు తమ వంతు సహకారం అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సైతం కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

# చింతకుంట తండాను పచ్చదనంతో నింపిన అధికారులు, ప్రజాప్రతినిధులు!



**బాలానగర్, ఆగస్టు 25(జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండలం పరిధిలోని చింతకుంట తండాలో పచ్చదనం పెంపొందించేందుకు చింతకుంట తండా గ్రామ పంచాయతీలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ ప్రత్యేక అధికారి, సహాయ పథక సంచాలకులు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ గీతా శ్రీకాంత్ నాయక్, కార్యదర్శి మధులత, కలిసి గ్రామ పరిధిలో పలుచోట్ల మొక్కలు నాటారు. ప్రతి ఇంటి నుంచి ఒకరైనా మొక్క నాటి దానిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వార్డు సభ్యులు సూర్య నాయక్, సరిత శ్రీను, విజయ శ్రీను, సోనా పుల్సింగ్, రవీందర్, నరసింహ, లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

# గౌతాపూర్‌లో విద్యుత్ సమస్యలపై ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**బాలానగర్, ఆగస్టు 25(జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండల పరిధిలో ని గౌతాపూర్ గ్రామంలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇళ్లపై నుంచి వెళ్తున్న ప్రమాదకర విద్యుత్ తీగలు, కొత్త స్తంభాల ఏర్పాటు, లైన్ల మరమ్మతులు వంటి అంశాలను సహాయ ఇంజనీర్, డిఈ, ఏడిఈ తో పాటు సిబ్బంది పరిశీలించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను కూడా పరిశీలించి, అంచనాలు రూపొందించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన చర్యలు చేపడతామని, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ తాళ ప్రకాష్ గౌడ్, ఉప సర్పంచ్ పెద్దోని యాదయ్య, వార్డు సభ్యులు, కార్యదర్శి నరేష్, గ్రామ పెద్దలు కమ్మదానం గోపాల్ రెడ్డి,యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.